



# మహిళలకు శుభవార్త

- మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి మహిళలకు గుడ్‌న్యూస్
- తెలంగాణ మహిళా సమాఖ్యలకు అద్దె బస్సులు..తొలి విడత 150 బస్సులు





**హైదరాబాద్, మార్చి 4,(నవభూమి న్యూస్):**కొత్త రేషన్ కార్డుల జారీకి ముహూర్తం ఖరారు రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న తెలంగాణ వాసులకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఉగాది నాటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించింది. ఆ క్రమంలో కొత్త రేషన్ కార్డు నమూనాను సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఫైనల్ చేశారు. లేత నీలి రంగులో ఈ కొత్త రేషన్ కార్డును తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. అలాగే రేషన్ కార్డుపై సీఎం రేవంత్ రెడ్డితోపాటు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉండే విధంగా రేషన్ కార్డు నమూనాని ఖరారు చేశారు. ఇక రేషన్ కార్డుపై ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్న వారికి కూడా కొత్త కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 80 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వారందరికీ కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సీఎం రేవంత్ ప్రభుత్వం ఆదేశించారు.

**మహిళలకు గుడ్ న్యూస్ చెప్పిన రేవంత్ సర్కార్**

అంతర్జాతీయ మహిళ దినోత్సవం మరికొద్ది రోజుల్లో రానుంది. అలాంటి వేళ తెలంగాణ మహిళ సమాఖ్యలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారం అందుకు సంబంధించిన జీవోను రేవంత్ సర్కార్ జారీ చేసింది. తొలి విడతలో 150 మహిళా సమాఖ్యలకు 150 ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించనున్నారు. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె కింద రూ. 77,220 చెల్లించనుంది. ఇక బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ సైతం ప్రభుత్వం ఇవ్వనుంది. దీంతో దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను నడపనున్నాయి. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఆ రోజు సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్ని.. ఈ బస్సులను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించనున్నారు.

మరోవైపు సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరిట మహాలక్ష్మీ పథకాన్ని చేపట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నురు. అయితే ఈ పథకం వల్ల రాష్ట్రంలోని మహిళలు.. ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇక అంతకుముందు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అక్కడ సైతం ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. తెలంగాణలో సైతం తమ పార్టీ అధికారంలోకి వస్తే.. ఈ పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. దీంతో తెలంగాణ ఓటరు సైతం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీని అమలు చేస్తోంది. దీంతో మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించడం.. తెలంగాణ మహిళలకు మరో గుడ్ న్యూస్ అనే అభిప్రాయం సర్వత్ర వినిపిస్తోంది.

రెండో రోజు ఢిల్లీలో సీఎం రేవంత్ ఎవరెవరిని కలిశారంటే


**న్యూఢిల్లీ:** ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం, మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. 2014-15 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.

కాగా.. గత పదేళ్లుగా తెలంగాణలో ఎక్కడా కూడా రేషన్ కార్డు అమలుకాలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు రేషన్ కార్డులను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే రేషన్ కార్డుల ప్రక్రియను కూడా ముమ్మరం చేశారు. రేషన్ కార్డుల కోటా కింద రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు ధాన్యం, సబ్సీడీని కేంద్రం ఇవ్వాల్సి ఉంటుంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధాన్యం సేకరణ పెద్ద ఎత్తున జరిగింది. దాదాపు 66.76లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో ధాన్యం ప్రెక్యూర్‌కు సంబంధించి కేంద్రం తన వాటాను కొనుగోలు చేయాలని, అలాగే పౌరసరఫరాల శాఖకు సంబంధించి గతంలో పెండింగ్‌లో ఉన్న నిధులతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులపై కూడా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ దృష్టికి సీఎం తీసుకెళ్లారు. దేశంలో ధాన్యం సేకరణలో పంజాబ్ మొదటి స్థానంలో ఉండగా, రెండో స్థానంలో హర్యానా, మూడో స్థానంలో తెలంగాణ ఉంది. ఇన్ని లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా.. సన్న బియ్యానికి రూ.500 బోనస్‌ను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో కంటే కూడా ఈ ఏడాది ఎక్కువగా ధాన్యం సేకరణ జరిగింది. కాళేశ్వరం నుంచి నీళ్లు ఇవ్వకపోయిప్పటికీ లక్షల హెక్టార్లలో పంటను పండించి రూ.500 సబ్సీడీతో పంటను కొనుగోలు చేసింది. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉగాది నుంచి రేషన్ సరఫరా ద్వారా సన్న బియ్యాన్ని ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన నిధులను తెలంగాణకు వెంటనే మంజూరు చేయాల్సిందిగా కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆ శాఖకు సంబంధించిన ఇతర అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నిన్న(సోమవారం) తొలిరోజు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సుదీర్ఘంగా చర్చలు జరిపారు సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్. దాదాపు దాదాపు గంట పాటు వీరి సమావేశం కొనసాగింది. తెలంగాణ రాష్ట్రంలో పలు నీటి ప్రాజెక్టులపై ప్రధానంగా ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పర్యావరణ అనుమతులు, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈరోజు కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో భేటీ అయిన సీఎం రేవంత్, ఉత్తమ్.. ఈరోజు సాయంత్రం ఢిల్లీ పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు రానున్నారు.

## భవన్స్ కళాశాల తీరుపై
# హైకోర్టు కన్నెర్ర

- హాల్ టికెట్ ఇవ్వక పోవడం చట్ట విరుద్ధం





**కాప్రా,మార్చి 4,(నవభూమి న్యూస్):** ఇంటర్మీడియట్ పరీక్షలకు హాల్ టికెట్ ఇవ్వకుండా విద్యార్థిని వేధిస్తున్న సైనిక్ పురి భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ పై మంగళవారం హైకోర్టు కన్నెర్ర చేసింది. బదిలీ ధ్రువీకరణ పత్రం లేదనే సాకుతో హాల్ టికెట్ ఇవ్వక పోవడం చట్ట విరుద్ధమని కోర్టు వ్యాఖ్యానించింది. తక్షణం హాల్ టిక్కెట్ ఇవ్వాల్సిందిగా కాలేజ్ ప్రిన్సిపాల్ ను ఆదేశించింది. విద్యార్థిని పరీక్షా ఫలితాలు వెలువరించకుండా సీల్డ్ కవర్ లో కోర్టుకు ఇవ్వాలని ఇంటర్మీడియట్ బోర్డును కోర్టు ఆదేశించింది. విద్యార్థి తరుపున హైకోర్టులో ఉచితంగా వాదనలు వినిపించిన న్యాయవాది సుంకర నరేష్ కు విద్యార్థిని కృతజ్ఞతలు తెలిపింది. వివరాల్లోకి వెళితే కాప్రా కమలానగర్ కు చెందిన మైసగోని శ్రీనిధి ఈసిఐఎల్ లోని ఎస్ ఆర్ డిజి స్కూల్ లో గత సంవత్సరం పదవ తరగతి చదివింది. సదరు యాజమాన్యం ఫీజు చెల్లించలేదనే నెపంతో సదరు విద్యార్థినికి ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్ ఇవ్వకుండా వేధించారు. ఈ విషయమై న్యాయవాది సుంకర నరేష్ ను ఆశ్రయించగా హైకోర్టులో కేసు వేసారు. హైకోర్టు పరిధిలోని ఈ అంశంపై ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్ తో సంబంధం లేకుండా సైనిక్ పురి లోని భవన్స్, శ్రీ అరబిందో జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ లో విద్యార్థిని జాయిన్ అయ్యింది. బుధవారం నుండి పరీక్షలు ప్రారంభమవుతుండగా కాలేజీ ప్రిన్సిపాల్ ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్ ఇవ్వలేదన్న కారణంతో హాల్ టికెట్ నిరాకరించింది. విద్యార్థిని జీవితాన్ని దృష్టిలో పెట్టుకుని న్యాయవాది సుంకర నరేష్ మంగళవారం ఈ విషయాన్ని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి దృష్టికి లంచ్ మోషన్ రూపంలో తీసుకెళ్లి వాదనలు వినిపించారు. హైకోర్టు తక్షణమే విద్యార్థినికి హాల్ టికెట్ ఇచ్చి పరీక్షలకు సజావుగా హాజరయ్యాయేలా చూడాలని కాలేజీ ప్రిన్సిపాల్ ను ఆదేశించింది. ఆ విద్యార్థిని పరీక్షా ఫలితాలు సీల్డ్ కవర్ లో కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. ఈ కేసును ప్రత్యేకంగా చూడాలని తీర్పునిచ్చింది. తదుపరి విచారణకు కాలేజీ యాజమాన్యం హాజరవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థిని కుటుంబం సుంకర నరేష్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రముఖసింగర్ కల్పన
# ఆత్మహత్యాయత్నం

**హైదరాబాద్ నిజాంపేటలో ఉంటున్న సింగర్ కల్పన**
**నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం**
**తలుపులు బద్దలు కొట్టి కాపాడిన పోలీసులు**

**కుత్బుల్లాపూర్ - మార్చి 4:(నవభూమి ప్రతినిధి)** ప్రముఖ సినీ గాయని, డబ్బింగ్ ఆర్టిస్ట్ కల్పన ఆత్మహత్యాయత్నం చేశారు. కల్పన నిద్రమాత్రలు మింగి బలవన్మరణానికి యత్నించారు. కల్పన హైదరాబాదులోని నిజాంపేటలో నివసిస్తున్నారు. ఆమె నిద్రమాత్రలు మింగి తన ఫ్లాట్ లో అపస్మారక స్థితిలో ఉన్నట్టు సమాచారం అందుకున్న కేపీహెచ్ బీ పోలీసులు వెంటనే స్పందించారు. కల్పన ఇంటి తలుపులు బద్దలు కొట్టి ఆమెను కాపాడారు. కల్పన ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె ఆత్మహత్యకు యత్నించడానికి గల కారణాలు ఏంటనేది తెలియాల్సి ఉంది.





# జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్‌కు స్పెషల్ జ్యూరీ అవార్డు





**కూకట్‌పల్లి, మార్చి 04, (నవభూమి ప్రతినిధి) :** జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ స్పెషల్ జూరి అవార్డు అందుకున్నారు. స్మార్ట్ పోలీసింగ్ అవార్డులో భాగంగా ఢిల్లీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వారు మంగళవారం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ నుండి స్పెషల్ జూరి అవార్డు రావడం జరిగింది. సైబర్ క్రైమ్ మేనేజ్మెంట్ అనే విభాగంలో దాదాపు దేశవ్యాప్తంగా 129 ఎంట్రీస్ వివిధ రాష్ట్రాలు పోలీస్ విభాగాలు సెంట్రల్ పోలీస్ ఫోర్స్ నుంచి రాగా, అందులో మల్లేష్ కు స్పెషల్ జూరి అవార్డు రావడం జరిగింది. తనను ప్రోత్సహించి, ఈ అవకాశం రావడానికి సహకరించిన ఉన్నతాధికారులు రాష్ట్ర డీజీపీ జితేందర్, సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి, బాలానగర్ డీసీపీ కొల్లు సురేష్ కుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కుమ్మరి లలితమ్మకు శ్రద్ధాంజలి



**కుత్బుల్లాపూర్- మార్చి 4:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం పరిధిలో ద్వారకా నగర్‌లో కమ్మరి లలితమ్మ కి శ్రద్ధాంజలి ఘటించిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో శీను యాది రెడ్డి లక్ష్మారెడ్డి శ్రీనివాస్ సింగారం మల్లేష్ మురళీకృష్ణ మల్లారెడ్డి నగర్ కమిటీ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు

# కుల గణన సర్వే రెమ్యూనరేషన్ చెల్లించాలి

## టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు

**ఆళ్లపల్లి మార్చ్ 5 నవభూమి:** కుల గణన సర్వే నిర్వహించిన ఎన్యుమరేటర్లకు, సూపర్ వైజర్లకు రెమ్యూనరేషన్ నేటి వరకు అందలేదని, టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ జిల్లాలకు నిధులు మంజూరు చేసినప్పటికి రెమ్యూనరేషన్ అందక పోవటం వలన సర్వే నిర్వహించిన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే అధికారులు స్పందించి రెమ్యూనరేషన్ చెల్లింపులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అభివృద్ధి ఏదైనా జరిగిందంటే అది కాంగ్రెస్ హయాంలోనే

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు
- బాలానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సమావేశం




**కూకట్‌పల్లి, మార్చి 04, (నవభూమి ప్రతినిధి) :** అభివృద్ధి ఏదైనా జరిగిందంటే అది కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. తెరాస ప్రజా ప్రతినిధులు చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల నాగిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, సూరజ్ తివారి, డివిజన్ ప్రెసిడెంట్ కుక్కల రమేష్, తదితరులు మంగళవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఓ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం లో అభివృద్ధి సంక్షేమం జరగడం లేదంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం పైన తెరాస నాయకులు, స్థానిక శాసనసభ్యుడు కృష్ణారావు చేస్తున్న విమర్శలను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టిగా తిప్పికొట్టారు. ఈ సందర్భంగా వారు గత తెరాస ప్రభుత్వాన్ని విమర్శిస్తూ..ఎన్నికల ముందు 90 శాతం అభివృద్ధి చేశామని చెప్పిన ఎమ్మెల్యే, ఇప్పుడు ఉదయం పార్కులు స్మశానాలు తిరిగి వాటిని అభివృద్ధి చేయాలని చెప్పడం తమ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా ఏమీ చేయలేదని చెప్పడమే అవుతుందని స్పష్టం చేశారు. ఉదయం గంట పాటు మాత్రమే నియోజకవర్గ పరిధిలోని ప్రజలకి అందుబాటులో ఉండే ఎమ్మెల్యే, తాను చేసిన అభివృద్ధి ఏమి లేకపోవడంతో ఇప్పుడు నిద్రలేచి అది చేయండి, ఇది చేయండి అంటూ మీడియా ముందుకు వచ్చి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్ల సైతం ముఖ్యమంత్రి పైన రాష్ట్ర ప్రభుత్వం పైన స్థాయికి మించి ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. నియోజకవర్గ పరిధిలో తెరాసకు చెందిన ఓ కార్పొరేటర్ శవాల మీద పేలాలు ఏరుకుతిన్నట్టు బాల నగర్ లో ఓ కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి మరణిస్తే అతని కుటుంబానికి ఇచ్చిన ఏడు లక్షల రూపాయల చెక్కును ఇవ్వకుండా చాన్నాళ్లు సతాయించాడని, పోలీసుల జోక్యం చేసుకుంటే కానీ చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు ఇవ్వలేదని విమర్శించారు. 10 సంవత్సరాలలో చేయని అభివృద్ధి కేవలం సంవత్సరంలో చేయలేదని శాసనసభ్యుడు విమర్శించడం పై కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. నాళాలు చెరువులు కుంటలు స్మశాన వాటిక స్థలాలు కబ్జా చేసిన టిఆర్ఎస్ నాయకులు సిగ్గులేకుండా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం తగదన్నారు. 10 సంవత్సరాల్లో అభివృద్ధిని నిర్లక్ష్యం చేసి మొత్తం తెలంగాణ రాష్ట్రాన్ని దోచేసిన తెరాస నాయకులు ఇప్పుడు అభివృద్ధి అని అరవడం విచిత్రంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మధు, హమీద్, నవాబ్, అజాజ్, క్రాంతి, టైగర్ యాదగిరి, నరేందర్, రాజ్ కుమార్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# పన్ను ఎగవేతదారులపై చర్యలు

- టాప్ డిఫాల్టర్‌లకు డిస్ట్రెస్ వారెంట్‌లు జారీ
- చందానగర్ సర్కిల్ డీసీ పి.మోహన్ రెడ్డి






**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 4:** ఆస్తి పన్ను ఎగవేతదారులపై చర్యలు తీసుకుంటామని చందానగర్ సర్కిల్ 21 డిప్యూటీ కమీషనర్ పి.మోహన్ రెడ్డి తెలియచేశారు. డీసీ ఆధ్వర్యంలో రెవెన్యూ విభాగం (టాక్స్ సెక్షన్) తో డీసీ ఛాంబర్ లో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ మాట్లాడుతూ ఆస్థి పన్ను లక్ష్య సాధనకు, రాబోయే ఆర్థిక సంవత్సరాంతాన్ని దృష్టిలో ఉంచుకుని పన్ను ఎగవేతదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని రెవెన్యూ సిబ్బందికి సూచనలు చేశారు. టాప్ డిఫాల్టర్‌లపై డిస్ట్రెస్ వారెంట్‌లు జారీ చేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. నోటీసుల తర్వాత కూడా పన్ను చెల్లించకపోతే డిస్ట్రెస్ నోటీసులు జారీ చేసి, ఆ తర్వాత ఆస్తులను స్వాధీనం చేసుకోవాల్సి వస్తుందని తెలియజేశారు. నివాస భవనాల పేరుతో అనుమతి తీసుకుని వాణిజ్య కార్యకలాపాలకు ఉపయోగిస్తున్న భవనాల యజమానులపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. పన్ను తప్పించుకునేందుకు ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతున్న వారిని నివాస, నివాసేతార పన్ను విధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బకాయిలున్న యజమానులు (ఏరియర్స్ ఇంట్రెస్ట్) వన్ టైమ్ సెటిల్మెంట్ 90 శాతం మాఫీ ఉండకపోవచ్చని, కావున బకాయిదారులు తమ యొక్క ఆస్థి పన్ను నిర్ణీత గడువులోగా చెల్లించి మహానగర అభివృద్ధికి తోడ్పడాల్సిందిగా కోరారు. ప్రజలు తమ యొక్క ఆస్థి పన్ను ఆన్ లైన్ ద్వారా, మీసేవ కేంద్రాలలో, బిల్ కలెక్టర్ వద్ద చెల్లించుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎఎంసి మహేందర్ రెడ్డి, ఇన్చార్జి ఏఎంసీ కృష్ణ, టాక్స్ ఇన్స్ పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల ఫలితాలను సిఎం సమీక్షించుకోవాలి

**కుత్బుల్లాపూర్ - మార్చి 4:(నవభూమి ప్రతినిధి)** ప్రస్తుత ఎమ్మెల్సి ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశించిన ఫలితాలు రాలేవాని ఎందుకు గల కారణాలును సిఎం రేవంత్ రెడ్డి సమీక్షించుకోవాలని సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు సిపిఐ మక్దుం నగర్ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో అధికారంలో ఎవరు ఉంటే వారికే అనుకూలంగా ఫలితాలు వచ్చేవని కానీ నేడు అది తలకిందులుగా మారి ప్రతిపక్షాలు గెలచుకోవడం ప్రజలో వస్తున్న మార్పును చూపిస్తుందని,కావున సిఎం గారు ప్రస్తుత ఫలితాల పై సమీక్షా చేసుకోవాలని ముక్యంగా గత ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు ఇచ్చిన ఓల్డ్ పెన్షన్ స్కీం హామీ పై మాట్లాడక పోవడం వల్ల ఉపాధ్యాయులు నేడు తిరస్కరించారాని కావున గత ఎన్నికలో ఏవైతే హామీ ఇచ్చారో వాటి అమలు కొరకు ఇప్పటికైనా వాటి అమలుకొరకు పునుకోవాలని, అదే విదంగా గత ప్రభుత్వ హయాంలో ఏ విదంగానైతే ప్రభుత్వ భూములు కబ్జా జరిగాయో నేడు మళ్ళీ అదే కబ్జాదారులు దర్జాగా కబ్జాలను చేస్తున్నారని దీనికి స్థానిక కాంగ్రెస్ నాయకుల అండదండలు ఉన్నాయనే ప్రచారం జరుగుతుందని, దాని వల్ల ప్రజల్లో గత బిఆరఎస్ కు నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా లేదని భావిస్తున్నారని దీని వల్ల బీజేపీ బలపడే ప్రమాదం ఉందని కావున సిఎం గారు వెంటనే ప్రభుత్వ భూములను,చేరువులను కబ్జాదారుల నుండి వెన్నకి తీసుకోవడం,అలాగే గత హామీలైన పెన్షన్,రుణమాఫీ,రైతుబంధు అందరికి అందిస్తేనే రానున్న ఎన్నికలో గెలుస్తారని లేకపోతే ఓడిపోతారని కావున సమయం ఉన్నపుడల్లా సిపిఐ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి కార్మికులు,రైతులు,నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలిసుకొని తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

అలాగే గత ఎన్నికల సమయంలో సిపిఐ మిత్రపక్షానికి 2 ఎమ్మెల్సి స్థానాలు ఇస్తామని ఇచ్చినా హామీని నిలపెట్టుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు,శ్రీనివాస్,కౌన్సిల్ సభ్యులు సామెల్,రవి,ముసలయ్య లు ఉన్నారు.

## జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సుడిగాలి పర్యటన

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా,మార్చి4,(నవభూమి న్యూస్):** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సుడిగాలి పర్యటనలు.. మీర్పేట్ హెచ్.పీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ వెనకాల పెండింగ్ లో ఉన్న బాక్స్ డ్రైన్ వర్క్ ను వారి దృష్టికి తీసుకురాగా ఆ ప్రాంతాన్ని సందర్శించి సానుకూలంగా స్పందించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ ఈ బాక్స్ డ్రెయిన్ వర్క్ ను రానున్న వర్షాకాలంలోపు పూర్తి చేసినట్లయితే కాలనీవాసులకు ఇబ్బందులకు గురికాకుండా ఉంటుందని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి వివరాలు తెలుసుకున్న జోన్ కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే కార్యచరణ చేపడుతామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్, ఈఈ నాగేందర్, డీఈ బాలకృష్ణ, ఏఈ లింగారవు మరియు స్థానిక నాయకులు చారి, బాలయ్య గౌడ్, పూస రమేష్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ సమస్యలు పరిష్కరించాలి



**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి ,మార్చ్ 4:** లోతుకుంట అల్వాల్ విజయ గణపతి లారీ అసోసియేషన్ అధ్యక్షుడు బలవంత రెడ్డి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కలిసి వారి ఆవేదనను విన్నవించుకున్నారు ముఖ్యంగా ట్రాఫిక్ ఎస్ఓటి పోలీసు ఆగడాల నుండి రక్షణ కల్పించాలని కోరారు

## బాల్య మిత్రుడికి బాసటగా నిలిచిన 1990-91 మిత్ర బృందం

**చర్ల మార్చి 4 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం స్నేహం ఎంతో మధురమైనది. స్నేహానికి లింగ వయోభేదం ఉండదు. ఎన్ని తరాలు మారినా మారనిది స్నేహం ఒక్కటే. అందుకే 1990 -91వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన మిత్ర బృందం స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ బాల్య మిత్రుడికి అండగా నిలిచారు. వివరాల్లోనికి వెళ్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని మారుమూల గిరిజన ఉంజుపల్లి గ్రామానికి చెందిన ఇర్ప ముత్తయ్య కు చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లపూర్తిగా కాలిబూడిదయయింది. దీనికి తోడు రెండు నెలల క్రితం మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా ఒక యాక్సిడెంట్ లో కాలు విరిగింది. దాంతో అతడు పూర్తిగా మంచానికే పరిమితమయ్యాడు. రేక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద యొక్క హీన స్థితిని చూసి చలించిన మిత్రబృందం మేమున్నామంటూ ముందుకు వచ్చారు. బాల్య మిత్రుడికి తక్షణ సాయంగా 25 వేల రూపాయలతో ఇంటి నిర్మాణానికి కావాల్సిన సిమెంటు రేకులు సిమెంటు సిమెంటు స్తంభాలు అందించి స్నేహమంటే ఇదేరా అంటూ 1990-91 పదవ తరగతి మిత్రబృందం ఆపదలో ఉన్న స్నేహితుడికి అండగా నిలిచారు. ఆపదలో ఉన్న మిత్రుడికి అండగా నిలిచిన ఆ మిత్ర బృందానికి గ్రామస్తులు పలువురు అభినందనలు

# జాబ్ మేళాకి విశేష స్పందన

- ప్రముఖ ఐఫోన్ ఫాక్స్ కంపెనీలో మహిళలకి నిర్వహించిన జాబ్ మేళా కి భారీగా తరలివచ్చిన నిరుద్యోగులు
- మాజీ చైర్మన్ చంద్రారెడ్డి








**నాగారం,మార్చి4,(నవభూమి న్యూస్):** నాగారంలో ప్రముఖ ఐఫోన్ ఫాక్స్ కంపెనీలో మహిళలకి నిర్వహించిన జాబ్ మేళా కి భారీగా తరలివచ్చిన నాగారం మున్సిపాలిటీ నుండి కాక చుట్టుపక్కల ప్రాంతాల వారు కూడా భారీగా తరలిరావడం జరిగింది. ఈ సందర్భంగా నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి మాట్లాడుతూ కొద్దిపాటి ప్రచారం జరిగినప్పటికీ 150 లేదా 200 మంది ఆ స్థాయిలో ఉంటారనుకుని అటువంటి వారు కి కూడా మన మున్సిపాలిటీలో ఈ కార్యక్రమం పెట్టి ఆదుకోవాలని ఆలోచనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు, కానీ ఒక ప్రైవేటు కంపెనీలో నెలకు 15 వేల రూపాయలకు ఇంత పెద్ద ఎత్తున మహిళ సోదరీమణులు రావడం అందులో విద్యాహరత కేవలం 10వ తరగతి వరకు మాత్రమే అయినప్పటికీ, బీటెక్, ఎమ్మెస్సీ, ఎంబీఏ, వారే కాకుండా, టెక్నీషియన్స్, పాలిటెక్నిక్ డిప్లొమా చేసిన వారు రావడం చూసి తన మనసుకు ఎంతో బాధపడింది అన్నారు. ప్రతి మహిళ తన సంపద తో తన ఇంటిని చక్కదిద్దగలదని మన దేశానికీ కుడ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కూడా ఒక మహిళ అని చెప్పారు. మళ్ళీ జాబ్ మేళా కార్యక్రమాన్ని మహిళలకు, పురుషులకు ఈ అవకాశాన్ని కల్పించాలని సదుద్దేశంతో మరొకసారి పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహిస్తామని కంపెనీ వారు కూడా హామీ ఇవ్వడం జరిగింది. అందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, కట్టే దివ్య దయాకర్, దయాకర్ రావు, శిలా సాగర్ నాగేందర్, కౌకుంట్ల రాహుల్ రెడ్డి, నాగరాజ్ యాదవ్, రామక్కపేట రవీందర్ రెడ్డి , మెరుగు శ్రీనివాస్ రెడ్డి, ఉప్పాలోజి కృష్ణ చారి, రాజశేఖర్ సూర్య శేఖర్ రెడ్డి జూపల్లి నరేష్ చారి, ఎర్ర వమన్ యాదగిరి, సతీష్ కుమార్, మహిళ నాయకులు జ్యోతి పాండే, కృష్ణవేణి, భువనేశ్వరి కంపెనీ వారికి సహాయ పడడం జరిగింది

# కాంగ్రెస్ నాయకులు దరువు అంజన్నకు మాతృవియోగం

## పరామర్శించిన పలువురు నేతలు





**కుత్బుల్లాపూర్ - మార్చి 4:(నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తెలంగాణ ఉద్యమ కవి గాయకులు దరువు అంజన్న మాతృమూర్తి మహాశివరాత్రి పర్వదినం రోజు శివైక్యం చెందినారాని, తెలుసుకొని పలువురు రాష్ట్ర నేతలు కళాకారులు కవులు ప్రజాసంఘాల నేతలు స్వచ్ఛంద సంస్థ నాయకులు పలు రాజకీయ పార్టీ నేతలు అంజన్నను పరామర్శించడానికి అతని స్వగృహం ద్వారకా నగర్ గాజులరామారానికి విచ్చేయడం జరిగింది, ఈ సందర్భంగా పలువురు నేతలు దరువు అంజన్న మాతృమూర్తి లలితమ్మ చేసిన సేవలను కొనియాడారు, అంజన్న తెలంగాణ ఉద్యమంలోవిరోచతమైన పాత్ర ఉండడం లోపల తన తల్లి అందించినటువంటి అండదండలు ఎన్నో ఉన్నాయని ఇటువంటి గొప్ప నాయకుడిని మన సమాజానికి అందించిన ఘనత లలితమ్మకి దక్కుతుందని అన్నారు, దరువు అంజన్న వాళ్ళ స్వస్థలం మెదక్ జిల్లా ప్రస్తుత సిద్దిపేట జిల్లా రాయపోలు మండల కేంద్రం, లలితమ్మకు ఆరుగురు ఆడపిల్లలు ఒక్క కొడుకు అంజన్న, గత 24 సంవత్సరాల క్రితం భర్తను కోల్పోయిన లలితమ్మ ఎంతగానో కష్టపడి బట్టలు కుట్టి బీడీలు చేసి ఈ పేద కుటుంబాన్ని సాదుకుంటూ వచ్చింది ఇంత గొప్ప సమాజ సేవకున్ని సమాజానికి అందించినందుకు లలితమ్మకు పేరుపేరునా జోహార్లు అర్పించారు, దరువు అంజన్న అధైర్య పడవద్దు అని నీ వెనుక తెలంగాణ సమాజం యావత్ ఉందని వాళ్ళు భరోసా ఇచ్చారు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, పృధ్వి రాజ్, దరువు ఎల్లయ్య,తెలంగాణ ఉద్యమ కవి గాయకులు వరంగల్ శ్రీనివాస్,నెర్నాల కిశోర్, చక్రాల రఘు, మోహన్ బైరాగి, రాచకొండ రమేష్,బోయిని శ్రీనివాస్, బీసీ సంగం కళాకారుడు, రాజలింగం, వెంకటాచారి, అమూల్య స్టూడియోస్ అధినేత ఎర్రం వేణు, మానుకోట ప్రసాద్, యాకన్న, అంజలి, గాయకుడు రామాచారి,

గాజులరామరం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సొంటి పున్నారెడ్డి, పుల్లారెడ్డి, చిరుమూర్తి రాజు,కయుమ్ బాయ్, జెస్సి, జిల్లా గణేష్,నాయకులు తెలంగాణ సాయి,ఎర్ర శ్రీనివాస్, మారోజు వీరన్న కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం నేతలు మోహన్ రెడ్డి శ్రీనివాస్ మహేష్ జోగిపేట శ్రీనివాస్ చింటూ బోయిని శ్రీనివాస్, స్థానిక నాయకులు వాసన, జానకిరామ్, వర్మ కరుణాకర్ రెడ్డి, సురేంద్రబాబు, డాక్టర్ మహేందర్, నాగభూషణం, శేఖర్, భువన్, ప్రసన్న, సునీల్, ఎంఆర్పిఎస్ నేతలు రామచందర్, డప్పు రామస్వామి, నింగి నేల మేము సైతం ఆర్గనైజేషన్ సభ్యులు అరుణ బంగారు,ప్రసన్న, ఇందిరా,ఉష,సంగీత, సమ్మన్న, మధుసూదన్ రెడ్డి, రోహిణి, సతీష్,బీసీ కళామండలి రాష్ట్ర అధ్యక్షులు బీసీ లింగం,డప్పు స్వామి నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు కిరణ్, అనువోజు వెంకన్న, ప్రవీణ్, పేరాల యాదగిరి,చిరంజీవి, అనుదీప్,స్వప్న, నర్మదా,పాట మహేష్, రాజశ్రీ,పున్న రమేష్, ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సుల్తానా,కోశాధికారి ఉమర్, ప్రధాన కార్యదర్శి పుట్టరాజు, శశిధర్ రెడ్డి,నాగేందర్, గోపాల్ అన్న, కుత్బుల్లాపూర్ విలేకరులు నర్సింగ్, జుట్టు సాయి,ఎల్లంపల్లి నర్సింహులు,కృష్ణ, సాయిరాజ్,దుర్గాప్రసాద్,రామస్వామి, భాస్కరాచారి, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు గజ్వేల్ ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శించారు

# శామీర్‌పేట శ్రీ కట్ట మైసమ్మ ఆలయం వద్ద వీధి దీపాలకై వినతి

### ఎంపీ ఈటలను కలిసిన గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ






**శామీర్‌పేట, మార్చి 04 (నవభూమి ప్రతినిధి) :** శామీర్‌పేట శ్రీ కట్ట మైసమ్మ ఆలయం వద్ద సోలార్ విద్యుత్ వీధి దీపాల కోసం ఎంపీ ఈటలకు వినతి అందజేశారు. మంగళవారం శామీర్‌పేట కట్ట మైసమ్మ ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు, పలువురు నాయకుల సమక్షంలో మల్కాజగిరిఎంపీ ఈటల రాజేందర్ నివాసానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఆలయ ప్రాంగణంలో చుట్టూ సోలార్ విద్యుత్ దీపాలను వేయించమని వినతి పత్రంలో కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ ఈటెల రాజేందర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో శామీర్‌పేట కట్ట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మ్యాకల మహేందర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ విలాసాగరం సుదర్శన్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు బోయిని రాజు, వెంకట్ రెడ్డి, ఎల్లం, దుర్గారావు, వెంకటేష్, శ్రీనివాస్, నాయకులు బోయిని శివ, మాదాసు శ్రీకాంత్ నేత, నీరుడి మధు, ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సాయి బాబా దేవాలయంలో 12వ వార్షికోత్సవ ప్రత్యేక పూజలు





**ఆల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చి 4 :** ఓల్డ్ ఆల్వాల్ లోని అతి పురాతన శివాలయంలో నీ నవసిద్ధ సహిత సాయిబాబా దేవాలయం 12 వ వార్షికోత్సవశుభ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాద వితరణ రూపాలు ఉన్నారు ఈ కార్యక్రమంలో వెంకటేష్ మురళి రాము చందద్రావు కేశవరావు భక్తులు పాల్గొన్నారు

# నేటి నుంచి ఇల్లందు కోర్టులో మెగా లోక్ అదాలత్

**టేకులపల్లి మార్చి 4 నవభూమి ప్రతినిధి:** ఈనెల 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఇల్లందు కోర్టులో మెగా లోక్ అదాలత్ జరుగుతున్నట్లు టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపారు. తమ పైన గానీ తమకు తెలిసిన వారి పైన గాని ఎలాంటి కేసులు ఉన్నా వారితో రాజీ చేసుకుని లోక్ అదాలత్ కు హాజరు కావచ్చని, దాంతో కేసులు పూర్తిగా అంటే శాశ్వతంగా క్లోజ్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

# అనీమియ ముక్త్ భారత్ కార్యక్రమం విజయవంతం చేయండి





**ఆల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చి 4 :** ఓల్డ్ ఆల్వాల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్స్ ,సిస్టర్స్ ,స్టాఫ్ లతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ యాకేందర్ రెడ్డి .ప్రతినెల మొదటి మంగళవారం అందరితో కలిసి సమావేశం ఉంటుందని "ముక్తభారత్ అనీమియా" లో భాగంగా చిన్నపిల్లల నుండి పెద్దల వరకు రక్తహీనతనం తగ్గించే దానిపై అవగాహన కల్పించారు. ఎవరి విధులు వారు సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరియ రాణి, ఎస్ అరుణ ,జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# కంటోన్మెంట్లో రోడ్ల అభివృద్ధికి కృషి







**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, మార్చి 4 :** సికింద్రాబాద్ 150 డివిజన్ , ఈస్ట్ మారేడ్‌పల్లి హనుమాన్ టెంపుల్ లైన్ మరియు, నర్సరీ పార్క్ ఎదరుగా దాదాపు 60 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ స్థానిక ఎంపి ఈటెల రాజేందర్, నగర మేయర్ శ్రీమతి గద్వాల విజయలక్ష్మి , డిప్యూటి మేయర్ మేతె శ్రీలతా శోభన్ రెడ్డి తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ సరైన రోడ్డు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కంటోన్మెంట్ అభివృద్ధికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. కంటోన్మెంట్ ప్రాంతంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆహ్వానం మేరకు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని, నగర అభివృద్ధి కి తెలంగాణ ప్రభుత్వం ప్రతి నెలా 300 కోట్ల రూపాయలు కేటాయిస్తుందని మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డిసి సమ్మయ్య, ఈఈ సుబ్రమణ్యం, ఏఈ చంద్రశేఖర్ తో పాటు, స్థానిక కార్పోటర్, 150 డివిజన్ కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**సుమన్ కాలనీ డ్రైనేజీ సమస్య పరిష్కరించడానికి కృషి**

కంటోన్మెంట్ నియోజకవర్గం సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన బస్తీ పర్యటనలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ మారేడ్‌పల్లి లో పర్యటించారు. ముఖ్యంగా ఈస్ట్ మారేడ్‌పల్లి మెయిన్ రోడ్ లోని సుమన్ కాలనీ వాసులు తాము ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న డ్రేనేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టి కి తీసుకువచ్చారు.

దీంతో ఎమ్మెల్యే జిహెచ్ఎంసి వాటర్‌వర్క్స్ డిజిఎం విద్యాసాగర్ మరియు కంటోన్మెంట్ హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్ లతో కలిసి కాలనీలోని సమస్యను పరిశీలించారు. అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే వెంటనే తగు చర్యలు తీసుకొని ఈ సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు.

ఈ బస్తీ పర్యటన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్, జిహెచ్ఎంసి వాటర్‌వర్క్స్ డిజిఎం విద్యాసాగర్, కంటోన్మెంట్ హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్ తో పాటు కాలనీ నాయకులు, కాలనీ వాసులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. టికెట్ విజయనగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి చర్యలు

బస్తీ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం కంటోన్మెంట్ వార్డు 4 లోని విజయ్ నగర్ కాలనీలో పర్యటించి స్థానికులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. కాలనీలో డ్రైనేజ్ వాటర్ రోడ్డు పై ప్రవహిస్తుందని, బోర్ వెల్ వాటర్ లో డ్రైనేజ్ నీరు కలిసి వస్తోందని, డ్రింకింగ్ వాటర్ కూడా టైం పాటించకపోవడంతో పట్టుకోవడానికి ఇబ్బంది అవుతుందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి సమస్యను వివరించి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే తనను సంప్రదిస్తే తాను పరిష్కరిస్తానని కాలనీ వాసులకు హామి ఇచ్చారు. బస్తీ పర్యటనకు వచ్చి తమ సమస్యలు తెలుసుకున్నందుకు ఎమ్మెల్యేకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ బస్తీ పర్యటనలో ఎమ్మెల్యే వెంట వార్డ్ 4 మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ ధనశ్రీ, ఇతర స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# జీవీపీ పాయింట్స్ వద్ద చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలి

### ■ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి !

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి:** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు హయత్ నగర్ పరిధిలో ఉన్నటువంటి జీవీపీ పాయింట్స్ ను శానిటేషన్ డి ఈ నీలిమ గారితో కలసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవీపీ పాయింట్స్ వద్ద చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, రాంకీ సిబ్బంది చెత్తను ఎప్పటికప్పుడు తొలగించకపోవడం వల్ల జి వి పి దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలు కూడా చెత్తాచెదారాన్ని బహిరంగ ప్రదేశాల్లో వెయ్యకుండా కేవలం స్వచ్ఛ ఆటోలో మాత్రమే వైయాలని వారు విజ్ఞప్తి చైయడం జరిగింది. ఈ యొక్క పరిశీలనలో జవాన్ యాదయ్య రామ్ చందర్ , శానిటేషన్ సూపర్వైజర్లు



శ్రవణ్ యాదయ్య ,రాంకీ సిబ్బంది రమేష్ గ తదితరులు పాల్గొన్నారు

## నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీలో హైడ్రా అక్రమ నిర్మాణాలను కూల్చి వేతలు



**కుత్బుల్లాపూర్-నవభూమి:** నిజాం పేట్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో అక్రమణలను హైడ్రా ఆద్వర్యంలో అక్రమ నిర్మాణాలు కూల్చివేశారు.

## బాలనగర్ డిసిపికి స్పెషల్ జ్యూరీ అవార్డు



**హైదరాబాద్ - మార్చి4:(నవభూమి ప్రతినిధి)** ఢిల్లీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వారు ఏర్పాటు చేసిన సామ్ రాట్ ఫోలిసింగ్ అవార్డు లో భాగంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ నుండి నాకు స్పెషల్ జూరి అవార్డు రావడం జరిగింది. సైబర్ క్రైమ్ మేనేజ్మెంట్ అనే విభాగంలో దాదాపు దేశవ్యాప్తంగా 129 ఎంట్రీస్ వివిధ రాష్ట్రాలు పోలీస్ విభాగాలు సెంట్రల్ ఫోలీస్ ఫోర్స్ రాగా అందులో నాకు స్పెషల్ జూరి అవార్డు రావడం జరిగింది ఈ విషయాన్ని మీ అందరికి తెలియడానికి సంతోషిస్తున్నాను నాకు ఈ అవకాశం ఇచ్చినటువంటి మా ఉన్నతాధికారులు రాష్ట్ర డీజీపీ శ్రీ జితేందర్ సైబరాబాద్ కమిషనర్ శ్రీ అవినాష్ మహంతి మా బాలానగర్ డీసీపీ కొల్లు సురేష్ కుమార్ సార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత: శంభీపూర్ క్రిష్ణ





**కుత్బుల్లాపూర్ - మార్చి4: (నవభూమి ప్రతినిధి)** శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారి కళ్యాణము జాతర మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దుండిగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లో ఈరోజు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారి కళ్యాణము జాతర మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ.. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ అంగరంగ వైభవంగా జరుగుతున్న బోనాల జాతర మహొత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# స్వయంప్రతిపత్తి గల కమిషనర్‌ను నియమించాలి

**కుత్బుల్లాపూర్ - మార్చి 4:(నవభూమి ప్రతినిధి)** 2016 ఆర్పిడి యాక్ట్ ప్రకారం స్వతంత్ర్య ప్రతిపతిగల కమీషనర్ను వికలాగుల కొరకు నియామకం కేంద్ర ప్రభుత్వ స్థాయిలో జరపవలసి ఉంది. ప్రతి రాష్ట్రంలో కూడ రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో ఒక కమిషనర్ నియామకం ఐఎస్‌ను, అలాగే అసిస్టెంట్ కమిషనరని వికలాంగులను ఎ కెటగిరి సంక్షేమ కి ఆ కెటగిరి అనగా అందుల కొరకు అంధుడు ఆర్థోపెడికల్ ఆర్థపేటిక్ అదికారిని, నియమించే అవకాశం కూడా ఉంది. కాని మన ప్రభుత్వం 2017లో కమిషనర్ నియామకం జరపనున్నట్లు జీఓ ఎంఎంఎస్ 13 %ష్ఫవ%: 15-07-2017 ఉతర్వులు కుడ జారి చేసారు కాని అలా జరపకుండా డైరెక్టర్ని కమిషనర్గాను, వికలాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి గాను మూడు అదికారాలు ఒకరికే కట్టపెట్టాడం వలన వికలాగులకు న్యాయం జరుగలేదు. కబట్టీ ఇండిపెండెంట్ కమీషనర్ ను నియమించమని వినతి పత్రాలు వికలాంగుల విభాగం ప్రధాన కార్యదర్శి కి, డైరెక్టర్ కు సంబందిత మంత్రులకు చివరికి, మన ముఖ్యమంత్రి కి కూడా సమర్పించడమైనది. కోర్టు ను ఆశ్రయించగా హైకోర్టు జస్టిస్ సురేపల్లి నంద గారి %ఖ %ఆద్వార్యములో ఫిటిషన్స్ పరిశీలించి నియామకం చేపట్టాలని 12-12-2024 న 6 వారాల వ్యవది విధిస్తు తీర్పు ఇవ్వడం జరిగింది. ఆ తీర్పు కాఫీని వివిధ ఎన్ జిఓ



సంబందిత అదికారులకు సమర్పించడం జరిగినది. కాని 6 వారాల వ్యవది ముగిసినప్పటికిని ఎలాటి చర్య తీసుకోబడలేదు.ఇప్పుడు సింగిల్ తీర్పు కాఫీ సమర్పించనైనది. ఎలాంటి జాప్యం జరపకుండా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పద్ధతిలోనే ఒక ఐఎస్ వికలాంగుడు, అందుల సంక్షేమ నిమితం అంధుడు, అదర్ డిబుడ్ కు తత్సంబదిత వికలాంగులు సహాయ కమిషన్సర్ నియమించాలని ప్రభుత్వాన్ని కారనైనది దీని ప్రతిని ప్రభుత్వ అదికారులకు, మంత్రులకు, గవర్నర్ ఆఫీసర్కు సమర్పించనున్నాము.

## సుభాష్ చంద్రబోస్ నగర్, కైసర్ నగర్‌లో సిసి రోడ్లు మంజూరైన కాలనీలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్- మార్చి 4:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్(ఏ) మరియు కైసర్ నగర్ లో కాలనీ వాసుల విన్నపం మేరకు 32 లక్షలతో సీసీ రోడ్లు మంజురైనా సందర్భంగా ఆ బస్తివాసులతో కలిసి కాలనీ రోడ్లను పరిశీలించడం జరిగింది..అనంతరం కాలనీవాసులు కూన శ్రీశైలం గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపి..హర్షం వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పదవిలో ఉన్న లేకున్నా ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తానన్నారు. ప్రజల సంక్షేమమే నా సంకల్పం అన్నారు.. ఇన్చార్జ్ మంత్రివర్యులు శ్రీధర్ బాబుకి కాలనీవాసుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో బలరాం,రషీద్ బేగ్,పద్మ,లక్ష్మి,మహమ్మద్ తాసిఫ్, లాల్ మహమ్మద్, దుర్గేష్, హైమద్, జమీల్,మహమ్మద్ దావూద్, జబ్బార్, సలీం,అలీమ్, పురుషోత్తం, నరేందర్ రెడ్డి, అబ్దుల్ రజాక్, హబీబ్ రసూల్, కళాధర్ బిలాల్,జాంగిర్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్



**కూకట్ పల్లి, మార్చి 04, (నవభూమి ప్రతినిధి) :** ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కోరారు. నగరంలోని గాంధీ భవన్ లో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్లోని సీనియర్ నాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. ఈ పార్లమెంటరీ సమావేశం లో కూకట్ పల్లి నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతంపై చర్చించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకవెళ్ళని పిలుపునిచ్చారు

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

### ఏఐసిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్



**హైదరాబాద్ - మార్చి4: (నవభూమి ప్రతినిధి)** ఎఐసిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గ నేతృత్వంలో గాంధీభవన్ లో జరిగిన మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమీక్ష సమావేశంలో ఎఐసిసి సెక్రటరీ విష్ణునాథ్,టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ,టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ శ్రీ మధుయాష్కి గౌడ్ గారితో కలిసి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ సమీక్ష సమావేశంలోమేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే అంశలపై చర్చించారు.మన ప్రజా పాలన ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజా క్షేత్రంలో ఏవిధంగా ముందుకు తీసుకెళ్ళలో చర్చించారు.. ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసమే మన కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందాని ఎఐసిసి తెలంగాణ ఇంచార్జ్ సూచించడం జరిగింది

# సేవా తత్పరులు కుసుమ భోగరాజు

మా అమ్మ దండే దీవెనమ్మ అస్సలు చదువుకోలేదు. తన చిన్నప్పుడే వాళ్ళ నాన్న చనిపోయారట అందుకని నన్ను ఎవరూ చదువుకోమని చెప్పలేదు నేను స్కూల్ కి వెళ్ళలేదు, అని చెబుతూ చదువు అంటే అమ్మకి ఎంత ఇష్టమో కథలు. కథలుగా చెప్పేది. తన ఇష్టాన్ని బలవంతంగానే మా అందరి పైన ఎటువంటి మినహాయింపు లేకుండా రుద్దేది. కచ్చితంగా చదువుకోవాలి చదువు లేకపోతే దేనికి పనికిరారు. మనకు ఆస్తులు లేవు మీరు చదువుకుంటేనే సుఖంగా బ్రతుకుతారు. మేము పడే కష్టాన్ని మీరు పడకూడదు. అందుకోసం ఎంత కష్టపడైనా మిమ్మల్ని అందరిని చదివిస్తాను. అని అన్నంత పని చేశారు. నిజమే ఆమె సంతానం ఆరుగురికి చదువు చెప్పించారు. ఎందుకంటే అమ్మకు అక్షరం అంటే అంత ప్రేమ, నిజం చెప్పాలంటే అమ్మకు తన పిల్లలకంటే అక్షరం అంటేనే ప్రేమ. బాగా చదువుకున్న వాళ్లెవరైనా ఇంటికి వస్తే చిన్నవాళ్ళైనా సరే వాళ్లకు రాచ మర్యాదలు చేసేది. చదువంటే అమ్మకి అంత గౌరవం, ప్రేమ. ఇదిగో మా అమ్మ తర్వాత అక్షరాన్ని ఇంతగా ఆరాధించే వారిని చూడగలిగాను.

ఆయన ఎవరంటే రెండు తెలుగు రాష్ట్రాలలో సామాజిక సేవా కార్యక్రమాలతో నిరంతరం బిజీగా ఉండే సేవారంగంలో చిరపరిచితులైన రారాజు డా. కుసుమ భోగరాజు. ఎవరైనా వైద్య సహాయం కావాలని సుదూర తీరాల నుంచి నగరానికి చేరుకుని వారికి ఫోన్ చేశారంటే చాలు, వారికి ఏదైనా పెద్ద హాస్పిటల్ లో వైద్యం అందేలా చూసి క్షేమంగా వారిని ఇంటికి పంపించే వరకు అది తన రోజువారి కార్యక్రమంలో భాగంగా చేసుకుంటారు. స్వయంగా వారి స్వగ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుబ్బల నాగేశ్వరరావు సర్జరీపై చేసిన విషయం. ఆ మాటకొస్తే ఆయన స్వగృహం నుండి కాదు రెండు తెలుగు రాష్ట్రాల నుండి అనేకమంది ఉంటారు

కోవిడ్ లాక్ డౌన్‌కి ముందు మా గురువు ప్రజా పాలన పత్రిక ఎడిటర్ అబ్దుల్ అజీద్ గారు ఆయన క్యాబిన్లోకి పిలిచి "యోహాన్ వీరే కుసుమ భోగరాజు అంటే, ప్రముఖ సామాజిక కార్యకర్త ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటారు వాటిని వివిధ పత్రికలకు ఇచ్చి వార్తలుగా రాయిస్తుంటారు" అని నాకు చెప్పి, వారితో సార్ ఇతని పేరు యోహాన్ మంచిగా రాయగలడు మీకు ఏమైనా వార్తలు ఉంటే అతనితో రాయించుకోవచ్చు అని పరిచయం చేశారు. అది మొదలు కుసుమ భోగరాజు సార్ తో నా అనుబంధం ఎక్కడ వరకు వెళ్లిందంటే... ఒక రకంగా నేను వారికి ఆస్థాన కవిని. నేను పరిచయం అయిన తర్వాత నా వ్యక్తిగత వివరాలు అన్ని పూర్తిగా తెలుసుకున్నారు, తర్వాత నేనెప్పుడూ కూడా వారిని నోరు విడిచి సహాయం చేయమని కోరవలసిన అవసరం రాలేదు. మరి ముఖ్యంగా లాక్ డౌన్ సమయంలో నాకు సుమారు రూ.3 వేలకు పైనే ప్రతినెలా మెడిసిన్ కు ఖర్చుయ్యేది. వారు నాకు రెండు సంవత్సరాలకు పైనే వారి ట్రస్ట్ ద్వారా మెడిసిన్ ఏర్పాటు చేశారు. రాజు సార్ తో పాటు వారి ట్రస్టులు ఏర్పాటు చేసిన రోజులు నాకు కూడా పండుగ రోజులే. రాజు సార్ కు ఉన్న మంచి అలవాటు. నిర్వహించిన సేవా కార్యక్రమాలు సేకరించడం రికార్డు చేయడం నిజంగా ఇది చాలామందికి తెలియని విషయం. కొన్ని కార్యక్రమాలు చేస్తారు కానీ వారికి మీడియా పరంగా డేటాను భద్రపరుచుకోవడం గాని మీడియా మేనేజ్మెంట్ కానీ తెలియదు. కానీ డా. కుసుమ భోగరాజు చేసిన ప్రతి కార్యక్రమాన్ని పత్రికలలో రాయించుకుంటారు. తరువాత ఆ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు పేపర్ కటింగ్ జాగ్రత్త చేసి ఉంచుతారు. ఇది అవసరమైన సమాచారాన్ని భద్రపరచుకోవడం అనేది చాలామందికి తెలియదు విషయం బట్ రాజుగారు ఓ పది సంవత్సరాలు సంబంధించిన డేటా అడిగిన వెంటనే ఇస్తారు సో అది మనం ఏదైనా రాయడానికి పూర్తి సమాచారంతో వివరాలు ఉండడంతో పని త్వరగా అవుతుంది. ఆ విధంగా కె.బీ.రాజ్ సార్‌కు ఉన్న ఒక మంచి అలవాటు వలన ప్రస్తుతం వారికి సంబంధించిన 30 సంవత్సరాల సేవా కార్యక్రమాలతో కూడిన సావనీర్ ప్రచురించడానికి సాధ్యమైంది. వారి అలవాటు ప్రకారంగా గత రెండు మూడు సంవత్సరాల నుండి యోహాన్ గారు మనం నా సేవా కార్యక్రమాలు అన్నిటిని ఒక దగ్గరికి చేర్చి ఒక పుస్తకం లాంటిది తీద్దామని, అది మీరే రాయాలని నాతో ఒక రోజు ప్రతిపాదన చేశారు. నాకు చాలా సంతోషం అనిపించింది కానీ అనుకున్నంత సులభంగా పని మొదలు పెట్టడం సాధ్యం కాలేదు. ఆ సమయంలో ఎందుకంటే నేను చాలా అనారోగ్యంతో బాధపడుతున్నాను గత 2 సంవత్సరాల నుండి నా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారు ఎప్పుడూ కూడా నాపై ఒత్తిడి తీసుకురాలేదు. నాలోనే ఒక పశ్చాతాపం ఉంటూ ఉండేది సార్‌కు బుక్ రాస్తానని మాట ఇచ్చాను కంప్లీట్ చేయలేకపోతున్నాను అనేది నాకు వేదనగా మిగిలింది. సార్ వాళ్ళ మిస్సెస్ నాగమణి మేడం గారు ఆ తమ్ముడుకి ఏదో అనారోగ్యం ఉన్నట్లుంది బాగా ఎక్కువ ఒత్తిడి చేయకండి మీ పుస్తకం కోసం, ముందు తమ్ముడు హెల్త్ బాగుండాలి అతను బాగుంటే మనకి కూడా మంచిది అనే ఒక చిన్న వార్నింగ్ వదిలారట. ఈ మాటతో సార్ నాకు మొత్తం స్వేచ్ఛ ఇచ్చేశారు. మరింత లేట్ అవ్వడానికి నాకు దొరికిన విపరీతమైన స్వేచ్ఛ కూడా ఒక కారణం కావచ్చు నిజాయితీగా ఒప్పుకుంటే. సరే బుక్కు రచన మొదలుపెట్టాను ఇప్పుడు పూర్తయింది. అయితే ఈ పుస్తక రచనలు నాది కేవలం రచనా సహకారం అంటే సరిపోతుంది . ప్రతి పేజీలోనూ, ప్రతి పేరాలోను ఎటువంటి అక్షర దోషాలు లేకుండా స్పెల్ చెక్ కంప్లీట్ చేసింది రాజు సారే, పుస్తక రచన అక్టోబర్లో మొదలుపెట్టాను. ప్రతి అక్షరం విషయంలోనూ రాజు సార్ పూర్తి శ్రద్ధ వహించి ఏ చిన్న తప్పు లేకుండా చూసుకున్నారు. ఏదైనా తప్పు ఉంటే వెంటనే కరెక్షన్ కోసం పంపించేవారు. అక్టోబర్ నుండి ఒక పక్కన పుస్తకం పని, మరో ప్రక్కన సామాజిక సేవా కార్యక్రమాలు నిజం చెప్పాలంటే వారికి కూడా ఆరోగ్యం దెబ్బతింది ఓ వారం పది రోజులు రెస్ట్ తరువాత మళ్లీ పనిలో పడి విజురుంబించడం మొదలుపెట్టారు. ఈ సావనీర్ లోని ప్రతి లైను, ఆ లైనులోని ప్రతి అక్షరం రాజు సార్ పరిశీలించిన తరువాతే, మరో పేజీ లోకి వెళ్ళడం జరిగింది. అసలే అంతంత మాత్రంగా మందకొడిగా సాగుతున్న పుస్తక రచన నవంబర్ నెలలో నాకొక పిడుగు లాంటి వార్తతో త్రిశంకు స్వర్గంలో పడినట్లు అయింది. అది మా బావ రామారావు గారి హెల్త్ కు సంబంధించిన విషయం. జాండీస్ తో మొదలైన అనారోగ్యం ఆయన కనీసం నిలబడలేకుండా చేసింది. ఇంకా నేను తన ప్రక్కనుండి హాస్పిటల్స్ తిరగడం షురూ అవడంతో మళ్లీ పుస్తకం పని వెనుకబడిపోయింది. నవంబరు రెండు నుండి డిసెంబరు వరకు ఫ్యామిలీ డాక్టర్ కు చూపించుకుంటూ టెస్టు చేయించుకుంటూ మెడిసిన్ వాడుతూ గడిచింది. డిసెంబర్ 2న ఆ డాక్టరు తనతో కాదని చెప్పాడు, అంతేకాదు విషయం కాస్త సీరియస్ అని, నిమ్స్ లాంటి హాస్పిటల్లో చూపిస్తే మంచిదని సలహా ఇచ్చారు. దీంతో ఒక్కసారిగా నా నెత్తి పై పిడుగు పడినట్లు అయింది. ఏం చేయాలో అర్థం కాలేదు బాగా టెన్షన్ పడ్డాను తీవ్రమైన ఆలోచనలు... నాకున్న ఒకే ఒక బలమైన ఆయుధం కుసుమ భోగరాజు సార్ వెంటనే వారికి ఫోన్ చేశాను మా బావ పరిస్థితిని వివరించాను. అయితే మీరు ఏం మాట్లాడకుండా డైరెక్ట్ నిమ్స్ హాస్పిటల్ కి వెళ్ళిపొమ్మని సలహా ఇచ్చారు. మీకు ఉన్న సమస్యకు సరైన పరిష్కారం నిమ్స్ హాస్పటల్ మాత్రమే అని మొదట్లోనే క్లియర్ గా చెప్పారు. అలా డిసెంబరు 2 నుండి జనవరి 14న హాస్పిటల్ లో సర్జరీ కోసం అడ్మిట్ అయ్యేవరకు, అవుట్ పేషెంట్ గా తిరగాల్సి వచ్చింది. టెస్టులకు మెడిసిన్ కు ఉన్న డబ్బంతా ఖర్చు అయిపోయింది. విషయం తెలుసుకున్న సార్ తదుపరి కొంత అమౌంటు అరేంజ్ చేశారు. అవసరమైనప్పుడు డాక్టర్లతో మాట్లాడుతున్నారు వైద్య సహాయం సరిగా అందేలా చూస్తున్నారు. ఇంటిలో గడ్డు పరిస్థితి, ఆయనకు ఇద్దరు పిల్లలు ఒకరు బీటెక్ ఫస్ట్ ఇయర్, మరొకరు ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్నారు.. ఇదే క్లిష్ట సమయంలో పిల్లల ఫీజులు చెల్లించాలంటూ వాళ్ల విద్యాసంస్థల నుంచి హుకుం. ఎందుకంటే చూస్తూ చూస్తూ విద్యా సంవత్సరం ఆఖరుకు వచ్చేసాం వాళ్ళ టెన్షన్ వాళ్ళది. పెద్దబాబు కాలేజీలో అబ్బాయి ఫీజు విషయం మేనేజ్మెంట్ తో మాట్లాడి సెటిల్ చేశారు. ఇలా ఒక్కటి అది కాదు, నా పనికి అడ్డం కలిగించే ప్రతి ఆటంకాన్ని తప్పిస్తూ సంపూర్ణ సహాయం అందజేశారు. అలాగే రామారావుకు సహాయం చేయమని కొందరు మిత్రులకు చెప్పి మరి వారి ద్వారా కొంత హెల్ప్ చేశారు. ఇలా ఒక్కటని కాదు ఎన్నో దారుల్లో రామారావు గారి కుటుంబాన్ని ఆదుకున్నారు. అన్ని విధాలా కష్టాల్లో కూరుకు పోయిన ఒకే వ్యక్తి కోసం ఇంతలా తపన పడిన వారిని ఎవరిని చూడలేదు. రాజు సార్ చేసిన చేసిన ప్రతి సహాయం రామారావు గారి కుటుంబాన్ని అన్ని శ్రమలనుండి కష్టాలనుండి విముక్తం చేస్తూ వచ్చింది.

ఫిబ్రవరి 14 రామారావుడిశ్చార్జి అయ్యింది. మళ్లీ ఆ సమయంలో కూడా చిన్న కిరికిరి, మొదట్లో హాస్పిటల్ వారు సర్జరీ మొత్తం ఆరోగ్యశ్రీలో అయిపోతుంది మీ పైసలు ఏవి పడవని చెప్పారు. తీరా డిశ్చార్జ్ సమయంలో రూ 4,75,000 పైన అయినట్టుగా బిల్లు ఇచ్చారు. ఆరోగ్యశ్రీలో కేవలం లక్ష రూపాయలు మాత్రమే విడుదల అయిందని మిగిలిన రూ. 3,75,000 పే చేయాలని, ఇంకా మిగిలిన వివరాలు సీసీయూలో తెలుసుకొవాలని పంపించారు. దీంతో మిగిలిన అమౌంట్ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ అప్లై చేసుకున్నాము. సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రెండు లక్షలు రిలీజ్ అయింది. ఇంకా రూ. 1.75 లక్షలు పెండింగ్ ఉన్నట్లుగా చూపించింది. ఈ విషయంలో రాజు సార్‌తో మళ్లీ సంప్రదించవలసి వచ్చింది. ఈసారి స్వయంగా వారే హాస్పిటల్ కి వచ్చి సూపరెండెంట్‌తోమాట్లాడి డ్యూ అమౌంట్ క్లియర్ చేయించారు. ఈ విధంగా ఎవరైనా తనను ఆశ్రయించి వచ్చిన వారికి అరకొరా సహాయం కాదు, సంపూర్ణ సహకారం అందించి అండగా ఉండగలిగే నిండైన మంచి మనసున్న రారాజు మన కుసుమ భోగరాజు. నాకు వారి పరిచయం జరిగి, సుమారు ఐదు ఏళ్ళు. ఈ ఐదేళ్లలోనే ఆయనలో సంపూర్ణ విశ్వ నరుడ్ని దర్శించగలిగాను. మానవీయ సమాజం పట్ల ఆయనకున్న సంఘర్షణ, మనుషుల్లో ఉన్న అసమానతల పట్ల తీవ్ర అభ్యంతరం, కళల పట్ల అనురాగం, మంచి రాజకీయ నాయకులు పట్ల గౌరవ మర్యాదలు, తల్లిదండ్రుల పట్ల గొప్ప ఔదార్యం, తోటి వారి పట్ల ఉన్నత విలువలతో కూడిన గౌరవ మర్యాదలు, తనకంటే చిన్నవారి పట్ల ప్రేమ ఆపేక్ష, బలహీనుల పట్ల మానవీయ ఆదరణ, తనకంటే ఉన్నతుల పట్ల సమాధారణ తోటివారి నుంచి ఆయనను ఆకాశం అంత ఎత్తున కూర్చోబెట్టాయి. డా. కుసుమ భోగరాజు గారు మానవ సంబంధాలకు ఇచ్చే విలువ తిరుగులేనిది. వారి నిరంతర ప్రక్రియ సేవా కార్యక్రమాలు అయినప్పటికీ... సంగీతం నృత్యం వంటి కళల పట్ల ఆయనకు మక్కువ ఎక్కువ. ఇందుకు ఒక చక్కని ఉదాహరణ సుస్వరాల కోకిల తెలుగు ప్రజల ఆరాధ్య దైవాలైన ఎస్ జానకి అమ్మ, సుశీలమ్మ, చిత్రమ్మ వంటి అఖండ గాయనీ మణుల స్వర జలపాతాలను అలవోకగా తన స్వర పేటికపై నర్తింప చేయగల సుమధుర గాయని ఆమని గారితో ఉన్న సోదర సంబంధం. ఇద్దరూ శుద్ధ హృదయులు ఒకరు సేవా రంగంలో రారాజు అయితే మరొకరు సంగీత రంగంలో మహారాణి, ఇద్దరిదీ నిష్కల్మషమైన సోదర బంధం, ఒకరినొకరు అక్క అన్న అనిపించుకునే నిష్కపటమైన సోదర వాత్సల్యం. వీరి అనుబంధం గురించి మరొక పుస్తకం రాయవచ్చు ఒకరికొకరు అంతగా అండగా నిలబడి సహకారం అందించుకుంటూ ఉంటారు. అదేవిధంగా నగరంలో ప్రముఖ దంత వైద్యులు గాంధీ హాస్పిటల్ ను బోండా మార్కెట్ దగ్గర ఉన్న మురికి కూపం నుండి సరికొత్త భవనాలతో విశాలమైన చోటుకు మార్పించడంలో ఒక ఉద్యమాన్ని నడిపించిన ఒకే ఒక్కడు డాక్టర్ ఓగురి నాగేశ్వరరావు గారు వారితో కలిసి నో టొబాకో డే, నో టొబాకో మంత్ వంటి సామాజిక ప్రయోజనం కలిగించి అవగాహన కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొన్నారు. ఆ విధంగా సాంఘిక రాజకీయ సాంస్కృతిక కళా రంగాలతో పాటు ఉన్నత స్థాయి ఉద్యోగులతో కూడా వారికి విస్తృత సత్సంబంధాలు ఉన్నాయి. ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేసి ఉద్యోగ విరమణ చేసిన వారితోను, మరి కొంతమంది ఔత్సాహకులతోనూ సేవా సంస్థలు ఏర్పాటు చేయించి వారికి దేశానిద్దరం చేస్తూ సేవారంగం వైపు మళ్ళించగలిగారు. కుసుమ భోగరాజు గారు చేస్తున్న అతి గొప్ప మంచి పనులలో కొంతమందిని సేవారంగం వైపు మళ్ళించడం అటువంటి ఔత్సాహికులలో పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పర్లపల్లి నారాయణ గారు ఒకరు. ఇలా ఎంత పని ఒత్తిడినో తనకంటూ ఒక ఆత్మీయ మిత్రబృందాన్ని కలిగి ఉండడంలో కుసుమ భోగరాజు గారిది ఒక ప్రత్యేకత.

డా. కుసుమ భోగరాజుకి జన్మనిచ్చిన తల్లిదండ్రులు కుసుమ కమల రత్నం ఆంజనేయులు ధన్యులు, వారి రోజువారి సేవా కార్యక్రమాలకు ఎటువంటి అభ్యంతరం చెప్పకుండా, వారి ఆశయాలకు అనుగుణంగా తన ఆలోచనలను అభిరుచులను మలుచుకుని జీవితాంతం వారి సిద్ధాంత ఆచరణకు సహకరించిన ఆదర్శ ఫౌండేషన్ ట్రస్ట్ మెంబర్ నాగమణి మేడం గారు నిస్వార్థ జీవి, ముత్తాత తాతలు నానమ్మ, నాన్న అమ్మలు తనకోసం ఎటువంటి ఆస్తులు కూడబెట్టకున్నా సమాజంలో వారికి ఉన్న గౌరవం మర్యాదలను చూసుకుని సంతోషిస్తూ తను ఆ మార్గంలోనే పయనిస్తున్న కుసుమ వారి వారసులు యువకుడు ఆలోచన శక్తి గల కుసుమ నాని తన ముంద తరాల పెద్దలందరి ఆశీస్సులు స్వీకరించి మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని ఆకాంక్షిస్తూ...



సమాజం కోసం నిరంతరం పరిశ్రమిస్తూ మూడు దశాబ్దాలుగా భోగరాజు చేస్తున్న సేవ సహాయ కార్యక్రమాలు అభినందనీయం.
– మాజీ మంత్రి శ్రీమతి గీతారెడ్డి

**యోహాన్ దండే**
సీనియర్ పాత్రికేయులు
హైదరాబాద్